# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



### అక్రమ కట్టడాలు చేపడితే చర్యలు తప్పవు

**హత్నూర, మే 15 (సిరి న్యూస్):**

స్థానికులకు ముందు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోరపట్ల గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశ్రమ అక్రమ కట్టడాల ఫిర్యాదు పై పర్యటించారు . స్థానిక గ్రామస్తులు గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన గ్రామ సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. అక్రమంగా నిర్మిస్తున్న అపటోరియా పరిశ్రమ పరిశీలించారు ఇలాచూస్తే చర్యలు తప్పవనిపరిశ్రమ ప్రతినిధికి నోటీసులు జారీ చేస్తామని ఆదేశించారు. బోర్పట్లలోని భీముని చెరువు, కంసాని కుంట, న్యారేటి కుంటలు కబ్జాలకి గురి అయిన దానికి సంబంధిత అధికారులను సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలని అన్నారు. న్యారేటి కుంట ను అపిటోరియా పరిశ్రమ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ వన్ పెద్ద మొత్తం లో ఈ కుంట ను కబ్జా చేసింది. ఈ యొక్క కుంట భాగంలో నుంచి డీ ఈ అనే బ్లాక్ కి రోడ్డు వేశారు. కంసాని కుంట, న్యారేటి కుంటను, భీముని చెరువును సర్వే చేసి ఎంత కబ్జాయిందో, వ్యర్థ జలాల రిపోర్ట్ ఇవ్వాలని క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని అన్నారు. స్థానికులకు ముందు గా ఉద్యోగ అవకాశాలు ఎంప్లాయిమెంట్స్ పర్మినెంట్‌గా ఇవ్వాలని పరిశ్రమ సంబంధిత ప్రతినిధి నిఆదేశించారు. ఈయన వెంట డిపిఓ సాయిబాబా, పొల్యూషన్ కంట్రోల్ అధికాకారి గీత, ఇరిగేషన్ అధికారులు ఈ ఈ జై భీమ్ , డి ఈ రవికుమార్ ఎంపీడీవో శంకర్ పాల్గొన్నారు .

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి


**సంగారెడ్డి ప్రతినిధి, మే 15 (సిరి న్యూస్):**



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరేట్ ఏవో ఆంథోనికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.. వానాలతో వరి ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు.. జిల్లా కలెక్టర్ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు.. కొనుగోలు కేంద్రాలు గోనె సంచులు, ధాన్యంపై కప్పే టార్పాన్లు రైతులకు సరిపోను సరఫరా చేయకపోవడంతో రైతులు నిలువున మునిగారని అన్నారు.. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించడానికి లారీల ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కూడా సరిపోను లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. అధికారులు సరైనటువంటి ప్రణాళిక లేకపోవడంతోనే రైతులను నష్టపోతున్నారని అన్నారు ప్రతి సంవత్సరం ఎంత ధాన్యం రైతులు పండిస్తున్నారని వాటికి సరిపోను కొనుగోలు కేంద్రాలు సంచులు టాపర్లు లారీలు సమకూర్చుకోవడం ప్రణాళికలు ఎక్కడని అన్నారు.. తడిసిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అశోక్, శివ, సాయిలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 15 (సిరి న్యూస్):**



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం లో రాజకీయ జోక్యం లేకుండా రుణాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే జూన్ నెల నుండి రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు నాలుగు లక్షల రూపాయలు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇచ్చేందుకు ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కానీ ఇటీవల సిబిల్ స్కోర్ ఉంటేనే రుణాలు ఇవ్వడం జరుగుతుందని అంటున్నారని దీంతో దళితులకు అన్యాయం జరుగుతుందని ఇటీవలే ఉపముఖ్యమంత్రి సిబిల్ స్కోర్ అవసరం లేదని ప్రకటించిన అధికారులకు స్పష్టమైన ఆదేశాల ఇవ్వలేదని లబ్ధిదారులకు ఆయా బ్యాంక్ అధికారులు సిబిల్ స్కోర్ గురించి ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని సిబిల్ స్కోర్ అవసరం లేదనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఎలాంటి షరతులు లేకుండా దరఖాస్తుదారులకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు రుణాలు అందించే విషయంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని నిజమైన లబ్ధిదారులకు రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రుణం 4లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శివకుమార్ నాయకులు శ్రీకాంత్ సాయిలు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 15 (సిరి న్యూస్):**




విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని, 18 నుండి 22 వరకు సంగారెడ్డి లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి రాజేష్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సంగారెడ్డిలోని సంఘం జిల్లా ఆఫీసులో జరిగింది. పాఠశాలలు తెరుచుకునే నాటికే వాటి పుస్తకాలు యూనిఫామ్ విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అర్జున్, హరీష్, చంద్రశేఖర్,పాల్గొన్నారు

# శెట్టి కుంటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**రామచంద్రపురం, మే 15 సిరి న్యూసః**



సంగారెడ్డి జిల్లా అమీన్?పూర్? మున్సిపాలిటీ పరిధిలోని శెట్టి కుంటలో అక్రమ నిర్మాణాలను గురువారం మున్సిపల్ అధికారులు కూల్చి వేశారు. సర్వే నంబర్? 947 లోని శెట్టికుంట ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి ఇటీ వలపలు కొత్త నిర్మాణాలు చేయడంతో అధికారులు చర్యలు తీసుకు న్నారు. మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పవన్ ఆద్వర్యంలో కూల్చివేతలు కొనసాగాయి. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ శెట్టి కుంట పరివాహాక ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవనిహెచ్చరించారు. గతంలో ఇక్కడ నిర్మాణాలన్నిం టినీ కూల్చివేసినా తిరిగి నిర్మిస్తున్నారని తెలిపారు. ఇరిగేషన్ ఎన్?ఓసీ, మున్సిపల్? పర్మిషన్లు తీసుకున్నాకే నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా అన్యాయంగా తమ ఇళ్లను కూల్చివేస్తున్నారని నిర్మాణదారులు, మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. వందల ఇళ్లు కట్టుకుంటున్నా చూస్తూ ఊరుకున్న అధికారులు ఇప్పుడు వచ్చి కూల్చడం ఏమిటని మున్సిపల్? సిబ్బందితో వాదించారు. అందరిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# సిబిల్ స్కోర్ నిర్ణయాన్ని వెంటనే ఎత్తివేయాలి

**సంగారెడ్డి, మే 15 ( సిరి న్యూస్ )**

రాష్ట్రవ్యాప్తంగా రాజీవ్ వికాస్ పథకంకి అప్లై చేసుకున్నవారికి సిబిల్ స్కోరు ఉండాలనే నిర్ణయాన్ని వెంటనే ఎత్తివేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాషా అన్నారు. సంగారెడ్డి పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ వికాసం పథకం రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుద్యోగులు కొన్ని లక్షల మంది ఎన్నో ఆశలతో రాజీవ్ వికాసం అప్లై చేసుకున్నారు, సిబిల్ స్కోర్ నిర్ణయాన్ని వెంటనే ఎత్తివేయాలి, రాజీవ్ వికాసం పథకం అప్లై చేసుకున్న అర్హులైన వాళ్ళందరికీ లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రదీప్ గౌడ్ ,శ్రీవర్ధన గౌడ్,, బాబన్, మనీ ,చింటూ,నాని రోహిత్, పాల్గొన్నారు.

# నేడు రంగనాథ స్వామి కళ్యాణోత్సవానికి బక్కి వెంకటయ్య

**అందోల్, మే 15 సిరి న్యూస్**



అందోల్ గ్రామంలో రంగనాథ స్వామి ఆలయంలో జరిగే కళ్యాణోత్సవం కు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్య హాజరవుతున్నారని నిర్వాహకులు తెలిపారు.